తెల్లవారింది. వాసవి లేచి యధాప్రకారం దిన చర్యలోకి దిగింది. ఆదరాబాదరాగా వంట పూర్తిచేసి, భర్తకి క్యారేజీ సర్దియ్యడంతో సగం పని పూర్తవుతుంది. ఆ తర్వాత ఇల్లు ఊడ్చుకోవడం, పాత్రలు కడుక్కోవడం, మాసిన బట్టలు ఉతికి ఆరవేయడంలాంటి పనులతో మధ్యాహ్నం అవుతుంది. కాస్తంత అన్నంతిని ఏ వార పత్రికో నవలో పట్టుకొని నడుం వాలుస్తుంది. చదువుతూనే నిద్రలోకి జారిపోతుంది. మరలా సాయంకాలం లేచి టీ పెట్టుకొని తను తాగి,



# మనసందిన ద్రాక్ష

భర్తకోసం ఫ్లాస్కులో పోసి అట్టే పెడుతుంది. ఆరినబట్టలు మడతలు పెట్టి రాత్రి భోజనానికి వంట ప్రయత్నం మొదలుపెడుతుంది. ఆరవు తూండగా వస్తాడు ఆఫీసు నుంచి భర్త మధుసూదనం. వస్తూ వస్తూ ఓ అరడజను ఫైళ్లు మోసుకొస్తాడు. అర్ధరాత్రి వరకూ వాటితో కుస్తీపట్టడంతో సరిపోతుంది. తను మంచం మీద ఒంటరిగా అతని రాకకోసం ఎదురుచూస్తూ వుంటుంది. అలాగే నిద్రలోకి జారిపోతుంది. ఏ వారం పదిరోజులకో ఒకసారి ఏ అర్ధరాత్రికో తన ప్రక్కన చోటు చేసుకుంటాడు. ఇదే దినచర్య పెళ్లయి ఏడాదిగా సాగుతోంది. ఏమాత్రం మార్పు వుండదు. ఉండబోదేమో కూడా!

ఎన్ని కలలుకన్నది తను వైవాహిక జీవితాన్ని గురించి? ఆఫీసవంగానే ఇంటికొచ్చే భర్త కోసం ఎదురుచూస్తూ, తెచ్చిన మల్లెల్ని జడలో తురుముతూ కొంటెగా హత్తుకుంటే ఆ మత్తులో లోకాన్ని మరచిపోవాలని! అందమైన బొమ్మరిల్లు లాంటి ఓ చిన్న ఇల్లు, అందులో అవసరాలకు సరిపడే ఫర్నిచరూ... సరదాగా సాయంకాలాలు షికారు పోవడానికి ఓ స్కూటరూ... ఇంతకన్నా తనేం కోరుకుంది? ఏవి అవన్నీ? కలలన్నీ కలలుగానే మిగిలిపోయాయి. అవేవీ లేకపోతే పోనీ.. ఆత్మీయతను పంచి, అనురాగంలో ముంచి, మానసికంగా దగ్గరయ్యే భర్త కూడా లభించకపోవడం తన దురదృష్టం కాక మరేమిటి!?

పాలనురుగులాంటి తెల్లటిచీరలో, ఇంద్రనీలాల్లా జాలువారే నల్లని కురులలో తురిమిన తెల్లని మల్లెల సువాసనలు గుభాళిస్తుండగా గుమ్మంలో తనరాక కోసం నిరీక్షిస్తున్న భార్యను ఏమాత్రం పట్టించుకోకుండా ఫైళ్లతో లోపలికి వెళ్లే ఋష్యశృంగుడులాంటి భర్తతో కాపురం!! "హాయ్ వాసూ..." అంటూ గుమ్మంలోనే గుండె లకత్తుకొనే ప్రయత్నం చేస్తుంటే చిలిపిగా కసురుకుంటూ వచ్చేస్తే.. వెంటపడి వెనుకనుంచే వొత్తుకొని ఏదో చిలిపి చేష్టలు చెయ్యబోయే భర్తని ఏ భార్య మాత్రం ఇష్టపడదు!? తను మాత్రం అందుకు వ్యతిరేకి కాదే! అపాటి ఆలోచనన్నారాని ఒక్తి బుద్ధావతారం మధుసూదనం.

ఎన్ని సంబంధాలో చూసాడు తనకోసం తండ్రి. లక్షలమీద కట్నాలు, ఆపై లాంఛనాలూ అందించలేని ఆయన ఓ చిన్నపాటి గుమస్తాని చవకలో కొనిపెట్టాడు. కళ్లల్లో పొంగే ఆనందాశ్రువులతో కాదు... కన్నీళ్లతోనే కాపురాని కొచ్చింది తను. ఆస్థిపాస్థులు, అందలాలు లేకపోతే పోనీ... ప్రేమగా పలకరించే చొరవ కూడా లేదే! ఎంతసేపూ ఆ ఆఫీసు ఫైళ్లే లోకంగా బ్రతికేస్తున్నాడు. అందమైన భార్య ఇంట్లో ఉంది... ఆమెతో నాల్గు మాటలు ఆప్యాయంగా మాట్లాడుదా మనైనా అనుకోడుగదా!

**సూరిపండు**

చేతిలోఉన్న పుస్తకాన్ని పేజీలు తిరగేస్తూ ఆలోచనల్లో మునిగిన వాసవి ఉలికిపడింది బయట ఎవరో పిలుస్తున్న అలికిడి కావడంతో. లేచి చీర సర్దుకొని వీధిగుమ్మం తెరిచింది. ఎవరో ఆగంతకుడు వెనుతిరిగి నిలుచుని వున్నాడు. తలుపు తెరచిన శబ్దానికి ఇటు తిరిగాడు.

తలుపు తీసిన వాసవిని చూడగానే "ఎక్కడ చూసానూ..." అన్నట్టుగా నొసలు ముడిచి ఆమె వంక దీక్షగా చూడసాగాడు ఆ ఆగంతకుడు. పైట కొంగు కప్పుకొని "మీరు..." ప్రశ్నార్థకంగా ఆగిపోయింది వాసవి. ఆమెను గుర్తుపట్టినట్టుగా అతని ముఖంలో ప్రశాంతత! "నేను... ఎదురుగా రూంలోకి అద్దెకు వచ్చాను. రూంకి రావడం ఆలస్యం అయింది. పంపులు రావడంలేదు. కాసిని మంచినీళ్లు కావాలి..." అంటూ ఖాళీ గిన్నెని ఆమె ముందుకి చాచాడు.

వాసవి ఆ గిన్నెనందుకొని లోపలికి వెళ్లి నీళ్లతో తిరిగివచ్చింది. అతనా గిన్నెను తీసుకుంటూ "థాంక్యూ..!" అని చిన్నగా నవ్వి వెళ్లిపోయాడు.

ఒక్కసారిగా షాక్ కొట్టినట్టు ఫీలయింది వాసవి. అదే... అదే చిరునవ్వు. అవును. అతడే ఇతడు. రెండు సంవత్సరాల క్రితం తనని చూసుకోవడానికి వచ్చిన పెళ్లికొడుకు. పేరు.. రజనీకాంత్! తండ్రి స్నేహితులెవరో తీసుకువచ్చారీ సంబంధాన్ని. ఆ రజనీకాంతుడు వెదజల్లే వెన్నెల కిరణాల్లాంటి ఆ చిరునవ్వే తన గుండెల్లో కోటి కలువలను వికసింపచేసింది. అచ్చం సినిమా హీరోలా వున్నాడు. పెద్ద చదువే చదివాడు. అతని చూపుల్లో పొడసూపిన భావాలు తను అతనికి నచ్చినట్టే అన్పించింది. తనకి మరీ మరీ నచ్చేసాడు!

అతనితోపాటు అతని తల్లీతండ్రి, అక్క కూడా వచ్చారు. ఆడవాళ్లిద్దరూ తనను నఖశిఖ పర్యంతం పరీక్షించడమే కాకుండా ఇంటర్వ్యూలో ప్రశ్నావళిలా ఒకదాని వెంట మరొకటిగా ప్రశ్నలు సంధించి వదిలారు. అన్నిటికీ తను సరైన సమాధానాలే చెప్పింది. చివరగా 'నువ్వేమన్నా అడిగితే అడగరా అబ్బాయ్' అంది అతని తల్లి. తను మెల్లగా కళ్లు పైకెత్తి అతని వంక చూసింది "ఏమడుగుతాడో అనుకుంటూ. అడగనా.." అన్నట్టు కనుబొమలు ఎగురవేసి చిలిపిగా కళ్లలోకి చూస్తూ నవ్వాడు. ఆ చిరునవ్వు... తనకి వెర్రెత్తించిందంటే అతిశయోక్తీ కాదు... అబద్ధమూ కాదు. "ఎంత అందంగా వుంది... ఆ నవ్వు" అనుకోకుండా ఉండలేకపోయింది.

"ఏమీ అడిగేది లేద"ని తల్లికి సమాధానం చెప్పాడు. ఆ తర్వాత కట్నకానుకల విషయమై సంప్రదింపులు జరిగాయి. అన్నిటికీ మించి అమ్మాయినచ్చిందన్న విషయం వారిమాటల్లో ప్రస్ఫుటం అయింది. అది తనకెంతో సంతోషమనిపించింది. "ఏ విషయమూ ఇంటికి వెళ్లి ఆలోచించి వ్రాస్తాం" అని చెప్పి వెళ్లిపోయారు.

ఆ రోజు నుంచి వాళ్ల వద్దనుండి వచ్చే జాబుకోసం వేయికళ్లతో చకోరిలా ఎదురుచూసింది తను. మనసులో కోటి కోటి కోరికల శారికలు రెక్కలు విప్పుకొని ఎగిరేవి. అతనితో వివాహమై కలసి కాపురం చేస్తున్నట్టుగా కలలు తనను అనునిత్యం కవ్వించాయి. ఊహలు ఊళ్లేలాలనుకుంటే రాతలు రాళ్లు మోయించాయని... తన నుదుట ఈ మధుసూదనుడు రాసుంటే వాళ్లెలా ఒప్పుకుంటారు? తమ తాహతుకి తగిన కట్నమియ్యగలిగితే... అంతస్థుకి తూగగలిగిన లాంఛనాలు జరుపగలిగితే... హోదాకి తగినట్టు పెళ్లి చెయ్యగలిగితే తమకి అభ్యంతరమేమీలేదని, ఒప్పుదలయితే వచ్చి

మాట్లాడుకోవచ్చని వ్రాసారు.

వాళ్ళు వ్రాసిన వాటిల్లో ఏ ఒక్కటీ చెయ్యలేని తన తండ్రి అప్పటికే సగం అరిగిపోయిన చెప్పుల్ని మళ్లీ బయటికి తీయక తప్పింది కాదు. ఆపై మరికొన్నాళ్లకే మధుసూదనంతో ముడి పడిపోయింది తన జీవితం. అప్పుడప్పుడూ తలపుల్లో మెదులుతున్న, ఇప్పుడిప్పుడే మెదడు పొరల్లో మరుగున పడిపోతున్న కలల రాకుమారుడు.. ఇప్పుడేమిటి యిలా ప్రత్యక్షమయినాడు. తనను గుర్తుపట్టలేకపోయాడా అతను?... "అలా అనుకుంటే ఎందుకో వెలితిగా అన్పించింది ఆమెకి. ఆలోచనలన్నీ అతని చుట్టే అల్లుకుపోతున్నాయి. అతనికి ఇంకా పెళ్లయిందో లేదో. అయినట్లయితే ఇలా ఒంటరిగా గది తీసుకొని ఎందుకు ఉంటాడు? బహుశా అతని తాహతుకు తగిన ఏ కన్నెపిల్లా ఇంకా తారసపడి వుండదు. అతని జ్ఞాపకాల్లో తాను మెదులుతున్నదో లేదో! కట్నాల విపణిలో తారాపథంలో వున్న అతణ్ణి తాను అందుకోలేకపోయింది కానీ... అతడికీ తను నచ్చింది. తండ్రి మాటకు తలవంచి తనను కాదనుకున్నాడేమో. అదే అయితే అతని మనసులో తన రూపం ఇంకా అలానే ఉండి ఉంటుంది. తన ఉనికి తెలుసుకొని తన కోసమే ఇక్కడ గది తీసుకున్నాడేమో.." ఒక్కసారిగా ఉలిక్కిపడింది వాసవి తన ఆలోచనలకి. ఏమిటి తానిట్లా ఆలోచిస్తోంది? అంటే... అతనిపట్ల వ్యామోహిత అవుతోందా తాను?!

పెడదారిన పడబోయే ఆలోచనల్ని తాత్కాలికంగా వదిలించుకొని పనిలో పడింది వాసవి.

"ఏమిటి వాసవీ... ఏమిటా పరధ్యానం? స్టౌమీద బియ్యంపెడితే అన్నం ఉడుకుతుందా... క్రింద మంట పెట్టకుండా" అంటూ లోపలికి వచ్చాడు మధుసూదనం. తన చర్యకి సిగ్గుపడింది వాసవి. గబగబా స్టౌ వెలిగించింది. "ఏమయింది వాసవీ... రాత్రినుండి గమనిస్తున్నాను. ఎందుకిలా... నాకేమీ అర్థంకావడం లేదు." దళసరి కళ్లద్దాలను పైకెగద్రోసుకుంటూ అడిగాడు మధుసూదనం.

"అయ్యో.. ఆ మాత్రం అర్థమయితే యిక నేం? నా బ్రతుకే బాగుండేడిచేది..." మనసులోని అసంతృప్తి విసుగుదలగా రూపాంతరం చెంది, మాటల రూపంలో బయటికొచ్చింది.

"ఏం. నీ బ్రతుక్కేం తక్కువొచ్చిందని ఇప్పుడు?..." "అయ్యో... అన్నీ ఎక్కువే... కావాలనుకోనివి" మరింత విసుగు ధ్వనించిందామె కంఠంలో. ఆమెకేమి బదులివ్వాలో అర్థంకాని మధుసూదనం వ్యర్థంగా వాదన పెంచకుండా లోపలికి వెళ్లిపోయాడు. ఆ తర్వాత వాసవి అందించిన క్యారియర్ తీసుకొని ఆఫీసుకి బయలుదేరాడు రాత్రి తెచ్చుకున్న ఫైళ్ల కట్టతో.

అతని వెనుకే తనూ వీధిగుమ్మంలోకి వచ్చింది వాసవి. "ఎప్పుడూ లేనిది ఇవ్వాళ ఇదేమిటీ..." అని అనుకున్నా మరేమీ ప్రశ్నించకుండా తన మానాన తను వెళ్లిపోయాడు మధుసూదనం. ఇంటి ఎదురుగా ఉన్న రూంవైపు చూసింది వాసవి రజనీకాంత్ కన్పిస్తాడేమోనని. రూం తాళం పెట్టి ఉండడంతో నిరుత్సాహంగా నిట్టూరుస్తూ లోపలికి నడిచింది వాసవి. "అతను మళ్లీ తనకోసం వస్తాడేమో..." అనుకొంది. "ఛ, అతనెందుకు వస్తాడు. పెళ్లయిన తన గురించి అతను ఆలోచించేదేముంటుంది" అనుకొంది మళ్లీ తనే. అంతలోనే "ఎందుకు రాకూడదు?" అనుకుంది. ద్వైదీభావం మనసులో సుళ్లు తిరుగుతోంది. ఏ మూలనో అతని రాకను కోరుకుంటోంది ఆమె మనసు.

అతని రాకకోసంఎదురుచూస్తూ అతని గది కేసే చూస్తూ వీధి గదిలోనే కూర్చుంది వాసవి.

సాయంత్రం నాలుగవుతూండగా వచ్చాడు రజనీకాంత్. ఫ్రీడంపై నుంచి స్టైల్‌గా దిగాడు స్టాండువేసి. ముఖానికున్న గాగుల్స్ చేత్తో తీసి పట్టుకొని వాసవి ఇంటివైపు చూస్తూ గదికేసి వెళ్లాడు.

"తను కనిపిస్తుందని కాబోలు అలా చూ ద్దం" అనుకుంది వాసవి. "ఇక్కడికి వస్తాడే మో..." అనుకొని ఒక్కసారి తనవంక చూసు కుంది. "ఈ అవతారంతో అతని కళ్లబడితే... ఎంత అసహ్యంగా వుంటుంది" అనుకుంటూ గబగబా లోపలికి వెళ్లింది వాసవి.

అల్మైరాలో నుండి ఉన్నవాటిలో మంచి చీర, జాకెట్టు తీసుకొని బాత్రూంలో దూరింది. క్షణా ల్లో స్నానంచేసి బయటకు వచ్చింది. అద్దం ముందు నిలబడి తలదువ్వుకుంది. ముఖానికి పౌడర్ రాసుకొని తిలకం పెట్టుకుంది. ఒక్కసారి అద్దంలో తనని తాను చూసుకొని తృప్తిగా తలాడించింది. వీధి గదిలోకి వచ్చి ఎదురింటి గదివైపు చూసింది. గుమ్మంలో బండి నిలబడే వుంది. గది తలుపులు తెరిచే ఉన్నాయి. "ఇంకా రాడేమిటి?" అంటూ మనసు మూలిగింది. తన ఆత్రానికి తానే నవ్వుకుంది.

"అతను రావాలనుకుంటున్నది తను. అత ను రావాలనేముంది? రావచ్చు... రాకపోవచ్చు. "ఆమె ఆలోచన ఆమెకే నచ్చలేదు. నీరసంగా కుర్చీలో కూలబడింది ఏదో పుస్తకం పట్టుకొని. పుస్తకంలో పేజీలు తిరుగుతున్నా... అంతకన్నా ఎక్కువ వేగంగా ఆమె మనసులో ఆలోచనలు పరుగులు పెడుతున్నాయి రకరకాలుగా!

ఆలోచనల్లో మునిగి తేలుతున్న వాసవి ఉ లికిపాటుగా కళ్లు తెరిచింది "ఊ.." అంటూ ఎవరో పిలిచినట్లనిపిస్తే.

ఎదురుగా అతను... రజనీకాంత్. అదే చిరునవ్వు అతని పెదవులపై. తన గుండెల్ని గుబగుబలాడించే చిరునవ్వు! తడబాటుగా లేచి నిలబడింది. "ఏదో ఆలోచిస్తున్నట్టున్నారే.. అం టూ చొరవగా లోపలికి వచ్చాడు రజనీకాంత్.

"మీ గురించే..." అనాలోచితంగా అనేసి నాలిక్కరుచుకుంది. "నా గురించా... అంటే ఇంకా మీకు నేను గుర్తున్నానన్నమాట! మరి నిన్న తెలీనట్లు చూసారేం?" ప్రశ్నించాడు అత ను. "మీరు మాత్రం?..." అంటూ ఆగిపోయిం ది వాసవి. ఆమె మనసులో అతని గురించి ఎన్నో తెలుసుకోవాలని వుంది.

"అయాం సారీ వాసవీ! మా నాన్నగారి ధనదాహానికి మిమ్మల్ని వదులుకోవాల్సి వచ్చిం ది. ఆయన మాట కాదనలేకపోయాను. కానీ ఏం లాభం? మరి కొద్దిరోజుల్లోనే ఆయన పో యారు. నా మనసులో చెరగని ముద్రలా నిలిచి పోయిన మీకోసం వచ్చాను. నా దురదృష్టం... అప్పటికే మీకు పెళ్లయిపోయిందని తెల్సి పిచ్చి వాణ్ణయిపోయానంటే నమ్మండి..." ఒక్క క్షణం ఆగి ఆమె వంక చూశాడు రజనీ.

సంభ్రమంగా వింటోంది వాసవి. ఆమె కళ్లల్లో అదోరకమైన వెలుగు తారట్లాడుతోంది.

మళ్లీ కొనసాగించాడు అతను. "నిజం వాసవీ... మిమ్మల్ని చూసిన ఈ కళ్లు మరే ఆడపిల్లనీ చూడ నిరాకరించాయి. అందుకే పెళ్లిచూపుల పేరుతో మరెవరినీ చూడలేదు. నా హృదయంలో నిండిపోయిన మీ స్థానంలో మరెవరికీ చోటివ్వలేకపోయాను. ఎక్కడెక్కడో తిరిగాను. ఏవేవో ఉద్యోగాలు చేసాను. ఆ ప్రస్థానంలోనే ఇక్కడికి చేరుకున్నాను. ఏ దేవత కరుణించిందో... యిక్కడ మీరు కన్పించారు. కల్లోల కడలిలా మారిపోయిన నా హృదయంలో

ప్రశాంతత ఏర్పడింది. వాసవీ... ఇప్పటికీ మిమ్మల్నే ప్రేమిస్తున్నాను. మీరులేని జీవితం అంధకార బంధురమయిపోయింది. మీ జీవితమూ అంత సంతృప్తికరంగాలేదని గ్రహించాను. మీరు ఊ... అంటే ఇద్దరం కల్సి ఎక్కడికైనా వెళ్లిపో దాం. హాయిగా కల్సి బ్రతుకుదాం. సిరి సంపదలకి లోటులేదు. సంపాదనకి అంతకన్నా కొదువలేదు. ఆలోచించండి. మీరు ఒప్పుకుంటే రేపే... ఎక్కడికైనా వెళ్లిపోదాం. వస్తాను. మళ్లీ రేపు కలుస్తాము." అచేతనంగా నిలబడిపోయిన ఆమెనలావే వదిలేసి వెళ్లిపోయాడు రజనీకాంత్.

"ఎంత సూటిగా... ఎంత ధైర్యంగా అతని ఆలోచనల్ని తన ముందు పరిచాడు? అతనిపట్ల తనకున్న వ్యామోహాన్ని పసికట్టే అలా మాట్లాడాడా!! ఏం చెయ్యాలి? అతనివైపు మొగ్గు చూపితే..?!" ఒక్కసారిగా చలిజ్వరం వచ్చిన దానిలా ఒణికిపోయింది ఆ ఆలోచనకి.

"అమ్మో.. ఆపైన ఈ ప్రపంచం తనను బ్రతకనిస్తుందా? 'లేచి వచ్చిన ఆడది' అని ముద్రవేస్తే! ఎవరికి తెలుస్తుందేం? భార్యాభర్తల్లాగా బ్రతుకు గడుపుతాం కదా! అతనివద్ద ఉన్న డబ్బు అన్నిటినీ జయిస్తుంది..." ఆమె ఆలోచనల్లో ఉండగానే మధుసూదనం వచ్చాడు ఆఫీసునుంచి. చీకట్లో కూర్చున్న ఆమె వంక ఆశ్చర్యంగా చూశాడు.

"వాసవీ.. దీపం వేసుకోకుండా అలాగే కూర్చున్నావేం?..." అంటూ తలుపు వారగా వున్న స్విచ్ వేశాడు. ఒక్కసారిగా గదంతా వెలుగు పరుచుకుంది. తత్తరపాటుగా చూసింది ఆమె. "ఒంట్లో బాగాలేదా" అంటూ ఆమె దగ్గరగా వచ్చాడు. నుదుటిపై చేయివేసాడు. వెచ్చగా కాలిపోతోంది. "జ్వరం ఉన్నట్టుంది వాసవీ. టీ అయినా త్రాగావా... ఉండు టాబ్లెట్ ఇస్తాను" అంటూ లోపలికి వెళ్లి టేబుల్ సొరుగులో వున్న టాబ్లెట్ తీసుకొని ఫ్లాస్కులో టీ కోసం చూసాడు. లేకపోవడంతో గ్లాసుతో మంచి నీళ్లు పట్టుకొచ్చి ఆమెకిచ్చాడు. "టాబ్లెట్ వేసుకొని హాయిగా పడుకో. వంటసంగతి నేను చూసుకుంటాలే" అని లోపలికి వెళ్లాడు. ఓ అరగంటలో వేడిగా పాలు తీసుకొని వచ్చాడు గ్లాసుతో. "ఏమిటిది వాసవీ... ఇంకా అలానే కూర్చున్నావ్. పడుకోమన్నానుగా. ఇదిగో ఈ పాలు త్రాగి నిద్దరపో. ఉదయానికల్లా తేలిగ్గా ఉంటుంది." అంటూ గ్లాసందించాడు ఆమెకి.

ఆలోచనా భారంతో మనసంతా చిందరవందరగా అయిపోయింది. తలంతా సూదులతో పొడుస్తున్నట్టుగా వుంది. అతనిచ్చిన టాబ్లెట్ వేసుకొని పాలు త్రాగింది. ఈ సమయంలో అతనెదురుగావుంటే తన మనసులోని భావాలనతడు పసిగడతాడేమో.. తనే బయటపడిపోతుందేమో.. అన్పించింది. నెమ్మదిగా లేచి వెళ్లబోయింది. తూలిపడబోయిన ఆమెను జాగ్రత్తగా నడిపించుకుంటూ గదిలో మంచంమీద పడుకోబెట్టాడు మధుసూదనం.

పడుకున్నదన్నమాటే గానీ కంటిమీదకు కునుకు రావడంలేదు. ఆమె ఆలోచనలన్నీ రజనీకాంత్ చేసిన ప్రపోజల్ చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ రెండేళ్ల తన వైవాహిక జీవితాన్ని తిరిగి చూసుకుంది. ఏముందని చెప్పుకోవడానికి? ఎదుగూ బొదుగూలేని జీవితం. రొటీన్... రొటీన్. విసుగు రమ్మంటే రాదూ? అందుకే మనసు మరోలా కోరుకుంటోందేమో? మధుసూదనాన్ని, రజనీకాంత్‌నీ చెరోవైపునా త్రాసులో వుంచి చూస్తోంది. ఏ కోణంలోంచి చూసినా రజనీకాంత్‌వైపే ముల్లు వంగుతోంది.

కొన్ని మానసిక బలహీనతలు మానవుల్ని విచక్షణారహితుల్ని చేస్తాయి. పరిస్థితుల ప్రాబల్యంతో వివేకాన్ని కోల్పోయేటట్లు చేస్తాయి. ఉ

చితానుచితాలను మరచిపోయేటట్లు చేస్తాయి. అగాధాల లోతుల్లోకి కూరుకుపోయినప్పుడు కానీ.. తన చర్యలు అసమంజసమన్న భావన మనసులోకి రాదు. అప్పుడు... జరిగిన దాని గురించి పశ్చాత్తాపపడే అవకాశం కూడా లభించకపోవచ్చు.

ప్రస్తుతం వాసవి ఆలోచనలన్నీ ఆ ముళ్ల బాటల వెంబడే సాగిపోతున్నాయి. అవన్నీ పూలబాటల్లానే అగుపడుతున్నాయి. స్వర్గసౌధాలకు సులభమార్గాల్లా కనబడుతున్నాయి. తన భావిజీవితానికి అవే ఆలంబన అవుతాయని విశ్వసిస్తోంది ఆమె. ఆలోచనలన్నీ ఒకే నిర్ణయం

## AVM లిటిల్ స్టోరీస్




మహర్షి తండ్రి కుబేరరావు సేల్స్‌టాక్స్ అధికారి. పేరుకు తగ్గట్లే అమ్మకం పన్ను ఎగ్గొట్టే వ్యాపారుల ముక్కుపిండి మరీ కోట్లు కోట్లు కూడబెడుతున్నాడు.

ఆ సంగతి ప్రభుత్వానికి తెలిసి, ప్రక్క జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేసింది. మహర్షి కూడా కాలేజీ మారవలసి వచ్చింది. కాలేజీలు తెరిచి కొన్ని వారాలే అయింది కనుక ఇబ్బంది లేదు.

మహర్షి క్లాసులోనే మానస వుంది. గొప్ప అందగత్తె. లెక్చరర్ పాఠం చెప్పడం కొంచెం లేటైనా సరే... కుర్రాళ్ల తలలన్నీ మానసవైపే తిరిగి వుంటాయి. అంతందం మానసది. వారంలోపే మానసను లైన్లో పెట్టాడు మహర్షి.

"సాయంత్రం రెండువేలు పట్రా. జల్సా చేద్దాం" అని చీటీ రాసి నోట్స్‌లో పెట్టి మహర్షికి ఇచ్చింది మానస. ఎగిరి గంతేసి డబ్బుతో సాయంత్రం షికారు చేసాడు.

రెండువేలు మహర్షికి ఓ లెక్కలోనికి కాదు. తర్వాత పదివేలు, ఇరవై, యాభై వేలు, లక్షా ఖర్చయిపోయాయి నెల రోజుల్లో. ఆ తర్వాత...

"పది లక్షలు తీసుకురా. రవ్వల నక్లెస్ కొందాం" అని చీటీ వచ్చింది నోట్‌బుక్‌లో.

ఆ రోజు అనుకోకుండా మహర్షి స్నేహితుడు మాధవ కలిస్తే జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించాడు.

"ఒరేయ్! నువ్వు కాలేజీలో చేరిందగ్గర్నుంచి నీ వెనుక బెంచీలో ఇద్దరు స్టూడెంట్స్ గడ్డం, మీసాలూ పెంచి విచారంగా ఉన్నారు, చూసావుగా!"

"అవును. ఎన్నిసార్లు నిన్నడిగినా తర్వాత చెబుతానన్నావ్. వాళ్లకేమైంది?"

"వాళ్లిద్దరూ నీకన్నా గొప్ప ధనవంతుల బిడ్డలు! ఈ మానస వెంటపడి... ఇపుడు ఈ స్థితికి వచ్చారు.

బాంబుదాడి నుంచి బతికి బయటపడ్డట్టు అయింది మహర్షికి.

చేయడంతో మనసు తేలిక పడినట్లన్పించింది. మెల్లగా నిద్రలోకి జారిపోయింది వాసవి.

రేడియోలో నుంచి సన్నగా విన్పిస్తున్న వేంక టేశ్వర సుప్రభాతం మేలు కొల్పింది వాసవిని. మెల్లగా కళ్లు విప్పిచూసింది. జ్వరం తగ్గడంతో నీరసంగా అన్పిస్తోంది. తలదిమ్ము పోవడంతో తేలిగ్గా వుంది. "ఎలావుంది వాసవీ.." అంటూ లోపలికి వచ్చాడు మధుసూదనం. నవ్వాలని ప్రయత్నించినా పెదవులు విడివడలేదు. అది నీరసం వల్ల కాదు. అతని పట్ల విముఖత వల్ల కావచ్చు!

"రాత్రేం జరిగిందో తెలుసా వాసవీ?..." అన్నాడు మధుసూదనం.

"ఏమిటో ఆ గొప్ప విశేషం?" అన్నట్టు చూసిందతడి వంక వ్యంగ్య దృక్కులతో. "ఎదురింట్లో అద్దెకు లేడూ... రజనీకాంత్‌ట.. అతణ్ణి రాత్రి పోలీసులు అరెస్టు చేశారు..." తృళ్లిపడి లేచి కూర్చుంది వాసవి మంచంమీద. అశనిపాతంలా విన్పించాయతని మాటలు ఆమెకు. మనసంతా 'షాక్' తిన్నట్లయింది. ముఖం వాడిపోయింది. అతను చెప్పుకుపోతున్నాడు. "జ్వరంగా వుంది గదా... నిద్రాభంగం ఎందుకులే అని నిన్ను లేపలేదు. అవునూ... ఎందుకలా త్రుళ్లిపడ్డావ్..." అడిగాడు.

"ఏ... ఏంలేదు. ఎందుకట అరెస్టు చేయడం?" నూతిలో నుంచి వచ్చినట్లు విన్పించాయా మాటలు. ఎందుకేమిటీ... భార్యను హత్య చేసి తప్పించుకు తిరుగుతున్నాడట. తండ్రి కట్నం డబ్బులకోసం బలవంతప్పెళ్లి చేసాడట. ఆమెతో సరిపడక వదిలించుకొనే ప్రయత్నంలో చంపేశాడట... ఇంకా ఏదో చెప్తూనే వున్నాడు మధుసూదనం. అతని మాటలేవీ ఆమె మనసు కెక్కడంలేదు. రజనీకాంత్ మాటలే ఆమె చెవుల్లో గింగురుమంటున్నాయి. "ఎంత నయవంచకుడు? అమృతంలా విన్పించాయా మాటలు అప్పుడు తనకి. అతని మాటలు నమ్మి తను ఎలాంటి నిర్ణయంతీసుకుంది?" ఒక్కసారిగా ఆమె కళ్లముందు కమ్ముకున్న పొరలన్నీ కరిగిపోయాయి. తెరలన్నీ తొలగిపోయాయి. "ఎంత తొందర పడింది. ఏ భగవంతుడో తన అమృత హస్తాలతో తనని ఆదుకున్నాడు..." కప్పులో వేడిగా పొగలు కక్కుతున్న కాఫీతో లోపలికి వచ్చాడు మధుసూదనం "వాసవీ... ఈ కాఫీ త్రాగు... కాస్త నీర్సం తగ్గుతుంది" అంటూ.

"ఇంత మంచివాడినా తను వంచన చేయబూనింది?" అనుకొనేసరికి ఒక్కసారిగా "బరెస్ట్" అయింది ఆమె హృదయం. అతని చేతులు పట్టుకొని బావురుమంది.

"అరెరె. ఏమిటిది వాసవీ.." అంటూ ఆమె ప్రక్కనే మంచం మీద కూర్చున్నాడు మధుసూదనం కాఫీ కప్పు టేబిల్‌మీద పెట్టి. అతని గుండెలమీదకు ఒరిగిపోతూ అతన్ని చుట్టేసింది. "ఈ మాత్రం జ్వరానికే ఇలా అయిపోతే ఎలా?" పసిపాపలా ఆమెను పొదివి పట్టుకొని మెల్లగా వీపుపై తాటిస్తూ అన్నాడు మధుసూదనం.

మనసులోని మాలిన్యమంతా బయటకు పోతున్నట్టుగా వర్షధారలా కురుస్తోంది అశ్రుధార అతని గుండెల్ని తడిపేస్తూ. మెల్లగా ఆమెను విడిపించుకోబోయాడు అతను. "ప్లీజ్.. కాస్సేపు ఇలా మీ ఒడిలో తలపెట్టుకొని పడుకోనివ్వండి" అంటూ బుజ్జి పాపాయిలా ముడుచుకొని పడుకుంది అతని చేతుల్ని తన చుట్టూ బిగించుకుంటూ.

ఇన్నాళ్లూ అందిన ద్రాక్షలూ పుల్లనే అనుకొనేది తను. "కాదు... అమృతం ఈ మనసందిన ద్రాక్ష" అనుకుంది వాసవి మధుసూదనం ముఖంలోకి చూస్తూ. ●